క. శీలవదాళి విధాతకు
సాళువ తిమ్మప్రధాన ♦ జామాతకు ను
ద్వేల స్వస్వన విజిత
త్రైలోక్య చరాచర ప్ర ♦ దాతకుఁ బ్రీతిన్. 42

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నామొనర్పం బూనిన యిమ్మహాప్రబం
ధంబు నకుం బ్రధాన కారణంబగు నానంచిక పురం బెట్టిదనిన 43

కథాప్రారంభము.

సీ. సౌధచరద్వధూ ♦ జన దర్పణీ భవ
ద్దివ్యాలోక స్రవం ♦ తీ జలంబు
రజత వప్రస్థాణు ♦ గజచర్మశాటీ భ
వత్పరిఘా వారి ♦ వలయితంబు
శాత మసృణ శిలా ♦ స్థగిత కాంచీదామ
భాసురోపవనాళి ♦ పరివృతంబు
పౌరప్రతాప వి ♦ భ్రాంతి కృత్కుట్టిమ
స్థలశోణమణిరుచి ♦ స్థపుటితంబు
గీ. బహువిధామోద మోదిత ♦ ఘసల కల భ
విసర విసృమర ఝుంకార ♦ వేణు నినద
సరస గాయక గాన ప్ర ♦ సంగ సౌఖ్య
కరణ కరమగు నానంచి ♦ కాఖ్యపురము. 44

శా. నీడల్పాఱు పసిండి మేడలపయిన్ ♦ నీలాలకల్ పుట్ట చెం
డాడం దాఁకిన కందుగాని శశియం ♦ దంకంబుగాదంచు వా
దాడన్ వచ్చిన యంకకానికిఁ దదీ ♦ యాశంకతో వీటిపైన్
బ్రోడల్ తోడ్కొనిపోయి చూపుదురు త ♦ న్నూత్నక్రియాకేళికల్.

ఉ. వారణ వారకర్ణపుట ♦ వాత కిశోర విసార సారక
ర్పూర పరాగముల్ నెఱయుఁ ♦ బో పురవీథులఁ దారతార ము
క్తా రమణీయ మంటప వి ♦ తాన వినిర్గత కాంతి వాహినీ
పూరములోపలం గలయుఁ ♦ బొల్చు వినిర్మల వాలుకాకృతిన్. 46

గలఁచి నృప సైన్యమెల్లఁ జీ ♦ కాకు పడఁగ
జగతి కంపింప నాలోహ ♦ సైంధవంబు. 75

మహాస్రగ్ధర. వ్రేచ్చున్ మత్తేభరాజిన్ ♦ బ్రకుపిత మదహా ♦ ర్యక్షమై
ఘోరభంగిన్ । గ్రొచ్చున్ రథ్య వ్రజంబుల్ ♦ ఘుటఘుట రభటిన్ ♦
ఘోణియై పైపయిన్ గా । గ్రుచ్చి యేతెంచి యేర్చున్ ♦ జిటజిట
మచుచున్ ♦ సేన లంగానమాడ్కిన్ । పచ్చంగా ద్రొక్కుంచు గాఢ ♦
ధ్వని మొగిలయితా ♦ వాన పెన్వెల్లి నిండన్. 76

మ. అపుడమ్మానవనాథ పుత్త్రుకు తదీ ♦ య వ్యగ్ర రాదాత్రిరే
కప రాభూతములైన సైన్యములఁ జ ♦ క్కం జూచి యీ వాజియే
చి పటాపంచగఁ జేసి సైన్యముల గా ♦ సింబెట్టెడున్ దీని నా
దు పటు క్రూరతరాహతిం దునుము రౌ ♦ ద్రున్ దానవు ల్బెగ్గిలన్.

మ. అని యూహించి తదీయ సైంధవముపై ♦ నాగ్నేయ బాణంబు వై
చినఁ దద్దేహము నీరుగాఁ గరఁచుటన్ ♦ జింతాకుల స్వాంతుఁడై
దను జుండీతఁడ జేయుఁ డంచు నిజదో ♦ ర్దర్పంబు చాలించి హే
చ్చిన భీతిం బరువెత్తి తద్బిలము చొ ♦ చ్చెన్ దివ్యు లుప్పొంగఁగన్.

ఉ. చొచ్చినఁ బోకు పోకు మను ♦ చున్ నృపకేసరి తేజడిగ్గి నీ
వెచ్చటి కేగెదన్ విడుతు ♦ నే పటుబాణ పరంపరాహతిన్
బచ్చడి చేయునాఁడ నని ♦ ఘాల నటద్భ్రుకుటీ కరాళుఁడై
యిచ్చ నొకించుకేనిఁ జలి ♦ యింపక తద్బిలవీథిఁ దూఱఁగన్. 79

శా. ఆలో మాయఘటించి యాదితి సుతుం ♦ డాభీల కాలానల
జ్వాలోదగ్ర విషంబు గ్రక్కుచు ఫణ ♦ వ్యాకీర్ణ రత్నప్రభల్
గ్రాలం గ్రూర భుజంగమై యనుగు దే ♦ రం జూచి యమ్మాయ వే
వ్రీలం జేసె మునీంద్ర సూచిత మహా ♦ విద్యా ప్రభావంబునన్. 80

ఉ. సాహసికాగ్రగామి నృప ♦ సత్తముఁ డట్లు తదీయ ఘోరమా
యాహమికల్ హరింపుచు ని ♦ రంకుశ విక్రమ కేళి చూప ను
త్సాహముదక్కి యాత్మపురి ♦ చక్కటి కేగఁగ నొక్క కాళికా
గేహము చొచ్చి యద్దనుజ ♦ కీటము పాటిలు భీతి పెంపునన్. 81

వైనఁ గానిందు మున్నొక్క ♦ యక్షవరుఁడు
కంబుఁ డనువాఁ డొకానొక ♦ కారణమున. 61

ఉ. సైంధవ నామధేయనృప ♦ సున్మథు గర్భమునన్ జనించి సౌ
గంధిక బంధువంశ కలి ♦ కామధు మాస విలాసియై సుధా
సింధు సబంధు బంధుర వ ♦ శీకృత కీర్తి ధునీ పరిపూర్తియై
సింధుఁడు నాఁగ రాజకుల ♦ శేఖరుఁ డౌ సుతుఁ గాంచె నంతయున్.

క. ఆ రాజకులోత్తంస కు
మారికయై యిది జనించి ♦ మహనీయ కళా
శ్రీరంజిత యగుఁ బొండన
వారిజ లోచనలు కొంత ♦ వగ దిరుగుటయున్. 63

ఉ. రామలు కేలికానన ధ ♦ రాస్థలికిన్ మును క్రీడ సల్ప రా
రో మన సారఁ గమ్మని వి ♦ రుల్ దమ నేర్పులఁ గోసికొంచుఁ బో
రో మదవృత్తి నిగత మ ♦ రుల్గొని సోకిన వారిఁ గాన మొం
డే మనువారమమ్మ తర ♦ లేక్షణ వాంఛిత ఫలం బిటుండఁగన్. 64

క. అని పలికి యమ్ముని పతికిఁ
బ్రణామములఁ దగ నొనర్చి ♦ రాజీవ ముఖుల్
చని రిట లతావధూటియుఁ
బ్రిబు తయశః కంధి సింధు ♦ పతి కుదయించెన్. 65

సీ. ఆ సింధుపతియేలు ♦ నవని మండల మిది
యతని పట్టణ భర్మ ♦ హర్మ్యవీథి
నభ్రంకషంబులై ♦ యాడెడుఁ గేతన
పల్లవంబులు చూడు ♦ మల్ల యవిగో
చేరువ కిపుడు వ ♦ చ్చిన కాంతి మతియను
తలిరాకుబోఁడి యా ♦ సు లలితాంగి
యాపుష్పఁదోట యా ♦ యిందీవరేక్షణ
క్రీడసల్పెడు నట్టి ♦ కేలి వనము

బుండేక్షుఖండ శర్కరాఖండ క్షీరపూరంబులు గాంచి యించు విలుకాని మామకుం బ్రేమ నర్పించు కన్నియల తిన్నని యెలుంగుల యలబలంబులునునై విజృంభించి పంచశరశరసంచయము వంచిత ధైర్యుం డగుచు నమ్మహీవల్లభుం డాయల్లకభరంబున నుల్లంబు పెల్లగిలం దరపిల్లుచుండె నంత గాంతిమతియును నత్యంత సంతాపితాంతరంగ యగుచు వగల నోగులం దగు సఖుల కొప్పగించి యచ్చెలుకఁ జేఁపు నరపతి చందం బరయ రయంబున నేతెంచిన. 142

క. రాచకొమారుఁడు ముద్దుల
రాచిలుకం జూచి పలికె ♦ రస నవ్యకస
ద్వాచాల మధుర మధురిమ
మోచాఫల సార నాకు ♦ ముచ్చట దీఱన్. 143

క. క్షితిపాలకుఁడే మనియెం
జతురిక యేమనియె నిశర ♦ సఖు లేమని రా
సతిమణి దా నేమనియెను
మతిశాలీ వేగఁ జెప్పు ♦ మాయన నదియున్. 144

సీ. మనుజేశ యలకేళి ♦ వనములో విహరింపఁ
జనినని శుద్ధాంత ♦ మునకుఁ బోయి
తిమి యటనున్న కాం ♦ తిమతీ కుమారికా
విరహాప లాపముల్ ♦ విని నృపాలు
డును దేవియును వచ్చి ♦ తనయ చక్కటి నుండఁ
జతురిక నన్నుంచె ♦ నతని యెదుట
నేను దేవర రాక ♦ యెదురుచూచు వేడ్కంచి
యచటికి వేవేగ ♦ నరుగుదెంచె

గీ. నిటఁ గుమారిక నన్ను నెం ♦ తేని గార
వించి భవదీయగుణము లా ♦ లించి పంచ
శర శరాహతిఁ గుందె దు ♦ ర్భర వియోగ
భరము భరియింపఁ జాలక ♦ తెరలి పడుచు. 145

పల్లతి కాశితాసి పరి ♦ పాండురకీర్తి ససంభ్రమంబునన్
దల్లికిఁ దండ్రికిన్ సురుజ ♦ నంబులకున్ ధరఁజాగి మ్రొక్కుడున్.

ఉ. గ్రుచ్చి కవుంగిలించుకొని ♦ కోరిక లీరిక లెత్తనమ్మహీ
భృచ్చతు రాననుండనిరె ♦ భీకరదైత్యుల నుక్కడంచి నీ
వచ్చుటఁజేసి ప్రాణములు ♦ వచ్చెఁజుమీ యిట నేఁడు మాకు వి
వ్వచ్చుఁడు పోరులన్ సవతు ♦వచ్చునె నీ కసమానమానుసా. 222

మ. రణసీమన్ సురకోటినోంచి ఖచర ♦ వ్రాతంబుఁ దూలించి చా
రణులం దర్పమడంచి బాహుబల గ♦ర్వ స్ఫూర్తిమాల్లేక భీ
షణవృత్తిన్ విహరించు దైత్యునొరులే ♦ సంధించు వారెవ్వరా
రణజన్మాండవు గానఁగూల్చితి కుమా ♦ రా రాజకంఠీరవా. 223

వ. అని బహువిధంబులం బ్రశంసించి పునః పునరాలింగనం బొనరించి యన్నరదేవుండు దేవియుం దానును బరమానందంబునం బొంది యుండ 224

క. కోమల పల్లవ పాణిం
గోమలి నమ్మద్దుఁ బెండ్లి ♦ కూఁతును నొకమైఁ
దా మొయ్యఁ దార్చియత్తకు
మామకు మ్రొక్కించి రవుడు ♦ మంజులవాణుల్. 225

క. మ్రొక్కిన కోడలిఁ గొమ్మం
జక్కని జవరాలిఁజూచి ♦ సతియును బతియున్
మిక్కిలి యక్కఱ మీఱన్
బెక్కువిధంబుల నుతించి ♦ పేశల ఫణితిన్. 226

క. రావమ్మ సింధుపుత్రి
పావనచారిత్రనేత్రి ♦ పర్వముగాఁగన్
నీవుఁను బతియును దేవియు
దేవరవలె నుండుఁడనుచు ♦ దీవించి తగన్. 227

క. కులదేవతానమస్కృతి
సలు పన్నరనాథుదేవి ♦ చక్కని తన ము

